నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
18 డిసెంబర్ 2024
పేజీలు 8




# ఇంటర్‌తో కొలువులు

## ఎన్‌డీఏ & ఎన్‌ఏ (I) – 2025



**దేశసేవ చేయాలనుకుంటున్నారా? ఛాలెంజింగ్ కెరీర్‌లో అడుగుపెట్టాలనుకుంటున్నారా? సాహసోపేతమైన ఉద్యోగాల్లో చేరాలనుకుంటున్నారా ? అయితే ఈ ప్రకటన మీ కోసమే.. ఈ పరీక్షలో విజయం సాధిస్తే చదివించి, ఆ తర్వాత ఆర్మీ/నేవీ/ఎయిర్‌ఫోర్స్‌లలో కొలువునిస్తారు. వీటన్నింటి సమాహారమే యూపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన ఎన్‌డీఏ&ఎన్‌ఏ-2025 నోటిఫికేషన్. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

- ఎన్‌డీఏ&ఎన్‌ఏ (I)–2025 ఖాళీల వివరాలు
- మొత్తం ఖాళీలు – 406
- నేషనల్ డిఫెన్స్ అకాడమీలో (155వ కోర్సు) – 370 ఖాళీలు. వీటిలో..
- ఆర్మీ– 208, నేవీ– 42, ఎయిర్‌ఫోర్స్– 92 ఖాళీలు, గ్రౌండ్ డ్యూటీస్ (టెక్)– 18, గ్రౌండ్ డ్యూటీస్ (నాన్ టెక్)– 10 ఖాళీలు ఉన్నాయి.
- ఇండియన్ నేవల్ అకాడమీ కోర్సు (116వ కోర్సు) (10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీం)– 36

**నోట్:** కోర్సు 2026, జనవరి 1 నుంచి ప్రారంభమవుతుంది.

- **వయస్సు:** 2006, జూలై 2 నుంచి 2009, జూలై 1 మధ్య జన్మించిన వారు అర్హులు.
- **అర్హతలు:** అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- ఎన్‌డీఏ ఆర్మీ వింగ్ కోసం ఏ బ్రాంచీలోనైనా ఇంటర్ లేదా 10+2 కోర్సు ఉత్తీర్ణత.
- నేవల్, ఎయిర్‌ఫోర్స్ అకాడమీలకు, 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీం కోసం – ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

**నోట్:** ఇంటర్ సెకండియర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ సమయానికి అర్హత సర్టిఫికెట్స్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం: రెండు దశల్లో ఉంటుంది**

1. రాతపరీక్ష
2. ఇంటెలిజెన్స్ టెస్ట్, పర్సనాలిటీ టెస్ట్

**రాతపరీక్ష:** మొత్తం 900 మార్కులకు ఉంటుంది. మ్యాథ్స్ – 300 మార్కులు (రెండున్నర గంటలు), జనరల్ ఎబిలిటీ టెస్ట్ – 600 మార్కులు (రెండున్నర గంటలు). దీనిలో జనరల్ నాలెడ్జ్‌కు 400 మార్కులు, ఇంగ్లిష్‌కు 200 మార్కులు కేటాయించారు.

- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.33 మార్కులు కోత విధిస్తారు.
- రాతపరీక్షలో అర్హత సాధించినవారికి సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) ఇంటెలిజెన్స్, పర్సనాలిటీ టెస్ట్‌లను నిర్వహిస్తుంది.

**స్టేజ్–1**

- ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ (ఓఐఆర్) టెస్ట్, పీపీ&డీటీలను నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించిన వారికి స్టేజ్–2కు ఎంపిక చేస్తారు.

**స్టేజ్–2**

- ఇంటర్వ్యూ, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్ టాస్క్స్, సైకాలజీ టెస్ట్, కాన్ఫరెన్స్. వీటిని నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు.
- ఈ మూడు టెస్ట్‌ల ద్వారా అభ్యర్థి పర్సనాలిటీని అంచనా వేసి మార్కులు వేస్తారు. అభ్యర్థులను నిశితంగా అన్ని కోణాల్లో పరిశీలించడమే ఈ టెస్ట్‌ల ముఖ్య ఉద్దేశం.

**అర్హతలు**

- ఆర్మీ క్యాడెట్స్ – బీఎస్సీ/బీఎస్సీ (కంప్యూటర్)/బీఏ
- నేవల్ క్యాడెట్స్– బీటెక్ డిగ్రీ
- ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్– బీటెక్ డిగ్రీ/బీఎస్సీ లేదా బీఎస్సీ (కంప్యూటర్)

**తుది ఎంపిక:** రాతపరీక్ష, ఎస్ఎస్‌బీ నిర్వహించిన టెస్ట్‌ల్లో వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. అనంతరం వైద్యపరీక్షలు, అభ్యర్థి ప్రాధాన్యాలను పరిగణలోకి తీసుకొని సంబంధిత విభాగాలకు ఎంపిక చేస్తారు.

**శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు వారు ఎంచుకొన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో నాలుగు సంవత్సరాల కోర్సుల్లో చేర్చుకొంటారు. మొదటి రెండున్నరేండ్లు అందరికీ ఒకే రకమైన శిక్షణనిస్తారు. మిగతా ఏడాదిన్నరలో సంబంధిత ట్రేడ్‌లో శిక్షణ ఇస్తారు.

- ఇండియన్ నేవల్ అకాడమీ నాలుగేండ్ల పాటు అకడమిక్, ఫిజికల్ శిక్షణను ఇస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నేవల్ అకాడమీ బీటెక్ డిగ్రీ ప్రదానం చేస్తుంది.
- ఆర్మీ అభ్యర్థులకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో, నేవల్ క్యాడెట్స్‌కు కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో, ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్ గ్రౌండ్ డ్యూటీ, నాన్ టెక్ స్ట్రీమ్‌కు హైదరాబాద్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో, గ్రౌండ్ డ్యూటీ– టెక్నికల్ స్ట్రీమ్ వారికి బెంగళూరులోని ఎయిర్ ఫోర్స్ టెక్నికల్ కాలేజీలో శిక్షణ ఇస్తారు.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **పరీక్షతేదీ:** ఏప్రిల్ 13
- **పరీక్ష కేంద్రాలు:** రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్/హనుమకొండ
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in